క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ


శ్రీనివాసరావు

నెక్కొండ : నెక్కొండ ఎంపీడీఓగా శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావు బదిలీపై ఇక్కడి వచ్చారు. ఇక్కడి విధులు నిర్వర్తించిన ప్రవీణ్‌కుమార్ జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీ అయ్యారని కార్యాలయ సిబ్బంది తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

వర్ధన్నపేట : బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ లక్ష్మీనరసింహ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇల్లందలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుంకరి సాంబయ్య మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ సంధ్యారాణి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గొడిశాల శ్రీనివాస్, పిట్టల జ్యోతి రమేష్, బాలవికాస ప్రతినిధులు రాణి, ఫాతీమా పాల్గొన్నారు.

వైద్యశిబిరాల ఏర్పాటు

గీసుకొండ : మండలంలోని వంచనగిరి, బొడ్డు చింతలపల్లి, మనుగొండ గ్రామాల్లో గీసుకొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. జ్వర పీడితులకు పరీక్షలు చేసి రక్త నమూనాలను సేకరించి మందులను పంపిణీ చేశారు. పీహెచ్‌సీ డాక్టర్ సుష్మ, సీహెచ్‌ఓ మధుసూదన్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చెన్నారావుపేట : మండలంలోని బోడ మాణిక్యం తండాలో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఉప సర్పంచ్ బోడ శ్రీనివాస్ ప్రారంభించారు. బోడ శంకర్, సుధాకర్, లక్ష్మణ్, పంత్‌సింగ్, హరిలాల్, ప్రజలు పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధిపై సమావేశం

నర్సంపేట : నర్సంపేట 1వ వార్డులో అభివృద్ధి పనులపై ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, సీనియర్ నాయకుడు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీని కలిసిన నాయకులు



వర్ధన్నపేట : ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన వి. సురేష్‌ను బుధవారం ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య తదితరులు ఉన్నారు.

ఎస్సైకి సన్మానం

నర్సంపేట రూరల్ : నర్సంపేట ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రవి యాదవ్‌ను శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు.

వైభవంగా బోనాలు

రాయపర్తి : మండలంలోని కొండూరులో బుధవారం బోనాల పండుగను విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మతల్లికి అభిషేకాలు, నైవేద్యాలతో మొక్కులు చెల్లించుకున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి



నర్సంపేట రూరల్ : నర్సంపేట డిపో పరిధిలోని పలు రూట్లలో విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించాలని బుధవారం ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు కొమ్ముక రవి అన్నారు. అనంతరం నర్సంపేట బస్సు డిపో ఎదుట ధర్నా చేపట్టి, డీఎంకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిద్దు, శ్రీకాంత్, ప్రణయ్, ప్రసాద్, రఘు, తేజ, కృష్ణ, సాల్మన్, రవీందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బెల్లం, పటిక స్వాధీనం

చెన్నారావుపేట: అక్రమంగా నిల్వ చేసిన బెల్లం, పటికను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ నరేష్‌రెడ్డి, ఎస్సై రాజేశ్వరి తెలిపారు. సూర్యాపేట తండాకు చెందిన ధరావత్ చత్రు ఇంట్లో బుధవారం దాడులు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాడుల్లో 180 కిలోల బెల్లం, 20 కిలోల పటిక, 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని చత్రుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ లింగేశ్వర్, కానిస్టేబుల్ లింగస్వామి, స్వర్ణలత, రామ్మూర్తి, శివరాజు ఉన్నారు.

కమీషన్ పెంపు హర్షణీయం

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి రేషన్ డీలర్ల క్షీరాభిషేకం


నర్సంపేట: ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పూలబొకే అందజేస్తున్న రేషన్ డీలర్లు

నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల కమీషన్ పెంపునకు ఆమోదం తెలపడం హర్షణీయమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు ధరావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ డీలర్ల చిరకాల డిమాండ్ గౌరవ వేతనం కూడా మూడోసారి రాబోతున్న కేసీఆర్ ప్రభుత్వంలో తప్పక ప్రకటిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రేషన్ డీలర్లకు గౌరవ వేతనం సాధించేందుకు తమవంతు సహకారం అందజేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఇళ్లు లేని అర్హులైన రేషన్ డీలర్లకు గృహలక్ష్మి పథకం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి దామోదర్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సోలంకి లింగయ్య, బండారి రమేష్, మండల అధ్యక్షుడు శంకేసి కమలాకర్, గోరంట్ల వెంకటనారాయణ, తొగరు మల్లారెడ్డి, అనంతుల రాంనారాయణ, యార మధుకర్‌రెడ్డి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


వర్ధన్నపేట : క్షీరాభిషేకం చేస్తున్న రేషన్ డీలర్లు

వర్ధన్నపేట : రేషన్ డీలర్లకు కమీషన్‌ను పెంచడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించినందుకు బుధవారం రేషన్ డీలర్ల సంఘం వర్ధన్నపేట మండల అధ్యక్షుడు చెన్న శ్రీధర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం తమ సమస్యలను సీఎం కేసీఆర్ సానుకూలంగా తీసుకుని పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు సిలువేరు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కస్తూరి సదానందం, కోశాధికారి జీవరత్నం, ప్రచార కార్యదర్శి ఎర్ర శ్రవణ్, డీలర్లు ఎర్ర రవీందర్, పాము నర్సయ్య, తుమ్మల శోభారాణి, వినోద్, వర్షిస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యపై ఏఈ నిర్లక్ష్యం


తీర్మానపత్రం అందజేస్తున్న ఎంపీటీసీలు

దుగ్గొండి : మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించడం లేదు. అధికారులకు చెబితే పట్టించుకున్న దాఖలాలు లేవు. ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. అయినా ట్రాన్స్‌కో ఏఈకి కనీస బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని మండల సభలో సభ్యులు మండిపడ్డారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాట్ల కోమల అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తిమ్మంపేట సర్పంచ్ మోడెం విద్యాసాగర్ మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసం ట్రాన్స్‌కో ఏఈ సురేష్‌కుమార్‌ను ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. శివాజీనగర్, రేకంపల్లి గ్రామాలకు ఫీడర్ లేక పోవడం వల్ల విద్యుత్ సమస్య వస్తే రెండు గ్రామాలకు కరెంట్ పోతుందని సొసైటీ చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు సభ దృష్టికి తెచ్చారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా దరఖాస్తు దారులు ఇప్పటికిప్పుడు కులం, ఆదాయం, స్థలం దస్తావేజులు కావాలంటే సాధ్యం కావడం లేదని వాటికి కొంత మినహాయింపు ఇవ్వాలని పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తహసీల్దార్ రవిచంద్రారెడ్డిని కోరారు. అయితే సర్వే కోసం వచ్చే నాటికి అన్నీ కాగితాలు అందించాలని ఆయన చెప్పారు. అనంతరం లక్ష్మీపురం, పొనకల్, దుగ్గొండి, వెంకటాపురం, ముద్దునూరు, మహ్మదాపురం గ్రామాల ఎంపీటీసీలు మామునూరు సుమన్, బండి జగన్, మొర్తాల రాజు, కొంగర అరుణ, చింత లావణ్య, కొల్లూరి విజయలు జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో ఎంపీడీఓ కృష్ణప్రసాద్, ఎంపీఓ శ్రీధర్, ఏఓ దయాకర్, డీఈ రామకృష్ణ, ఎంఈఓ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్

- మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నర్సంపేట : తెలంగాణ ప్రభుత్వం సాధ్యం కాని మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తోందని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు బీజేపీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ కుట్రలతో కూడిన వాగ్దానాలకు ప్రజలు ఎక్కడ మోసపోతారోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలను మోసం చేసినట్లు కాదా అని ప్రశ్నించారు. ఈ విషయమై సుప్రీం కోర్టు, హైకోర్టులు సుమోటోగా కేసులు స్వీకరించి ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలని అభ్యర్థించారు. సమావేశంలో జాటోత్ సంతోష్‌నాయక్, వడ్డేపల్లి నర్సింహరాములు, రేసు శ్రీనివాస్, జగన్, రజనిభారతి, సందీప్, ఠాకూర్ విజయ్‌సింగ్, సప్తగిరి పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుతో లాభాలు


సేంద్రియ ఎరువుతో పెరిగిన మిర్చి నారులో రైతు

పర్వతగిరి : ప్రస్తుత పరిస్థితుల్లో రసాయనిక ఎరువుల వాడకం వల్ల అధిక వినియోగంతో భూసారం తగ్గిపోతుంది. సిటీ కంపోస్టు ఎరువు భూమిలో సేంద్రియ కర్బనం పెంచి పోషకాలను అందించి పైరు ఏపుగా పెరగడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రైతులకు సాధారణ ధరకు కంపోస్టు ఎరువు అందించడంలో ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ కృషి చేయడం జరుగుతుంది. రసాయన ఎరువులు వాడిన నారుమడుల కంటే సిటీ కంపోస్టు వాడిన నారుమడి ఏపుగా పెరిగింది. ఇప్పటి వరకు ఎలాంటి పురుగు మందు పిచికారీ చేయలేదని ఉట్టితండాకు చెందిన రైతు బానోత్ వీరేందర్ తెలిపాడు.

'నా మట్టి.. నా దేశం'తో ముందుకు సాగాలి


వర్ధన్నపేట: ప్రతిజ్ఞ చేయిస్తున్న కుమారస్వామి

వర్ధన్నపేట : 'నా మట్టి నా దేశం అనే నినాదంతో ముందుకు సాగాలని బీజేపీ మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి అన్నారు. బుధవారం మండలంలోని ఇల్లందలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'మేరా మిట్టీ.. మేరా దేశ్' కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చీటూరి రాజు, నాంపెల్లి యాకయ్య, తాళ్లపెల్లి కృష్ణమూర్తి, పెద్దూరి రాజ్‌కుమార్, ఎలిశాల రాకేష్, దేవేందర్‌రావు, చెంగల సురేష్, ఎల్లగౌడ్, భూక్యా నార్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభావశీల వ్యక్తులను కలిసిన నాయకులు

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తిహవేలి గ్రామంలో బుధవారం మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభావశీల వ్యక్తులను కలిసి ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల సుపరిపాలన, సంక్షేమ పథకాలపై వివరించారు. బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ జాన్‌విక్రం, పరకాల అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా కార్యదర్శి ములుగూరి శ్రీనివాస్, నాయకులు చొక్కం శ్రీనివాస్, గట్ల భిక్షపతి, బూర నాగరాజు, ఆకులపెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

పర్వతగిరి : ప్రజల భాగస్వామ్యంతో బీజేపీని బలోపేతం చేయాలని మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో మన వీరులకు వందనం.. కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వర్ధన్నపేట కోఆర్డినేటర్ కుడికాల శ్రీధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పిచ్చిరెడ్డి, హర్కవత్ వినోద్‌కుమార్, సంతోష్, ప్రభాకర్, ఎడలి సుధాకర్, సుధాకర్, చంద్రయ్య, జిల్లా నాయకులు నర్సయ్య, ఆడెపు వెంకటేశ్వర్లు, బండి సతీష్, గొల్లపల్లి రాకేష్, బానోత్ మహేష్ పాల్గొన్నారు.

కొమురం భీం ఆశయాలు నెరవేర్చాలి


నర్సంపేట: ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు

నర్సంపేట : ఆదివాసీల హక్కుల పోరాట నాయకుడు కొమురం భీం ఆశయాలను నెరవేర్చాలని ఆదివాసీ డివిజన్ అధ్యక్షుడు వాసం కుమారస్వామి అన్నారు. ఈ మేరకు ఆదివాసీ, దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి పాకాల సెంటర్ వరకు డివిజన్‌లోని అన్ని మండలాల ఆదివాసీలు బుధవారం డప్పు వాయిద్యాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించారు. గెట్టు పాపయ్య, జగ్గారాజు, స్వామి, కల్తీ ఎల్లయ్య, ఈసం నర్సింహారావు, మల్లెల సాంబయ్య, నాగేశ్వర్‌రావు, ధనసరి అంజయ్య, తడక రాజు, రాంచందర్, బ్రహ్మయ్య, మోహన్, తదితరులు పాల్గొన్నారు.


ఖానాపురంలో..

ఆదివాసీలపై దాడి అమానుషం

ఖానాపురం : మణిపూర్‌లో ఆదివాసీలపై దాడి చేయడాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతుందని, కొమురం భీం, అల్లూరిల పోరాట స్ఫూర్తితో ప్రతిఘటన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు గట్టి కృష్ణ, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఖానాపురంలో బుధవారం సదస్సు నిర్వహించారు. పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి ధనసరి సురేష్, భిక్షపతి, రమేష్, వీరలక్ష్మి, సంధ్య, సులోచన, రాధిక, సాంబయ్య, సరస్వతి, వంశీ పాల్గొన్నారు.

'అవిశ్వాసానికి అధికారులు రాలేదు'

- హాజరై వెళ్లిపోయిన ఎంపీటీసీలు


అవిశ్వాస సమావేశానికి హాజరైన ఎంపీటీసీలు

చెన్నారావుపేట : చెన్నారావుపేట ఎంపీపీపై అవిశ్వాసం పెట్టాలని ఎంపీటీసీలు ఆర్డీఓకు జూలై 15న నోటీస్ ఇచ్చారు. దీంతో ఈ నెల 9న ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నట్లు ఎంపీటీసీలకు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు చెరుకుపల్లి విజేందర్‌రెడ్డి, గుండాల మహేందర్, ధరావత్ శ్రీను, పసునూటి రమేష్, కడారి సునీత, మొగిలి రమాదేవి, పర్కాల లక్ష్మి, భూక్యా మౌనిక బుధవారం ఉదయం 10.30 గంటలకు ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల వరకు అధికారులు రాకపోవడంతో వెళ్లిపోయారు. నర్సంపేట ఆర్డీఓను వివరణ కోరగా ఎంపీపీ విజేందర్ కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నాడు. దీంతో అవిశ్వాస తీర్మానానికి హాజరుకాలేదు. కోర్టు ఆదేశాల మేరకు తదుపరి నిర్ణయం ఉంటుందని తెలిపారు.

ప్రత్యేక కృతజ్ఞతలు : ఎంపీపీ విజేందర్

తనపై పెట్టిన ఆవిశ్వాసం వీగిపోయిందని, అందుకు సహకరించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు ఎంపీపీ విజేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బాణసంచా పేల్చి సంబురాలు చేసుకున్నారు.

అవిశ్వాసం ఉంటుంది..

ఎంపీపీపై అవిశ్వాసం వీగిపోలేదని వైస్ ఎంపీపీ, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీపీల అవిశ్వాసాలపై కోర్టు తీర్పు రావాల్సి ఉందని ఎమ్మెల్యే తెలిపినట్లు చెప్పారు. కోర్టు తీర్పు కోసం ఎదురు చూసి అవిశ్వాసం పెడతామని, అవిశ్వాసానికి ఎంపీటీసీలం కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

కమిటీల ఎన్నిక

జీపీకార్మికుల మండల కమిటీ..



పర్వతగిరి : గ్రామపంచాయతీ కార్మికుల మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దొమ్మటి వెంకన్న, అధ్యక్షుడిగా నకరకంటి రాంచందర్, ఉపాధ్యక్షులుగా వద్దే కుమారస్వామి, ఈదురు రజనిబాబు, కార్యదర్శి రాజసాగర్, సహాయ కార్యదర్శులుగా సిరికొండ నాగరాజు, గడ్డం లక్ష్మణ్, బురికి సురేష్, దూడయ్య, కోశాధికారి ఇస్లావత్ రవి, బానోత్ వెంకన్న, సలహాదారులు జిల్లా సమ్మయ్య, కొయ్యల ప్రభాకర్, గజ్జల మౌనిక, నూనె చంద్రకళ, సుగుణమ్మ, సునీత, సారయ్య, కుర్ర ఏరియా, భాస్కర్ ఎన్నికయ్యారు.

బీఆర్‌ఎస్ గ్రామకమిటీ..

నల్లబెల్లి : మండలంలోని గుండ్లపాహాడ్‌లో బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ సమావేశం మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గ్రామ కమిటీ, యూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షుడిగా కల్వల భగీరథ, ప్రధాన కార్యదర్శిగా బైరుపాక సుధాకర్, యూత్ అధ్యక్షుడిగా గన్నారం అఖిల్, ప్రధాన కార్యదర్శిగా దాసరి శ్రీకాంత్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

మోకుదెబ్బ గ్రామ కమిటీ..



నెక్కొండ : మండలంలోని సూరిపల్లిలో బుధవారం సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కక్కెర్ల నాగయ్య తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గడ్డం సంతోష్, ఉపాధ్యక్షుడిగా పోశాల సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి కొమురయ్య, కోశాధికారిగా పాలకుర్తి లక్ష్మినారాయణ, గౌరవ అధ్యక్షుడిగా బత్తిని సాంబయ్య, సలహాదారులుగా కొంకాల శ్రీనివాస్, కోటగిరి సాంబయ్యలు ఎన్నికయ్యారని ఆయన పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యా ప్రమాణాలు పెంచాలి

చెన్నారావుపేట : ఉపాధ్యాయులు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన తొలిమెట్టు శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి రోజు వర్క్‌బుక్స్ ద్వారా ప్రాక్టీస్ చేయించాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాపమ్మ, రజిని, ఎస్‌ఓ జ్యోతి, రాయపురెడ్డి, యాకయ్య, సుభాష్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ముగిసిన 'తొలిమెట్టు' శిక్షణ తరగతులు

పర్వతగిరి : మండల కేంద్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆరు రోజుల తొలిమెట్టు శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు ఎండి.జలీల్, ఆర్‌పీలు శ్రీనివాస్, శ్రీదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి



నెక్కొండ : మండలంలోని గుండ్రపల్లిలో జీవాలకు మండల పశువైద్యాధికారి మమత బుధవారం టీకాలు, మందులు వేశారు. సర్పంచ్ రాజేశ్వర్ రావు, సిబ్బంది కుమారస్వామి, పశుమిత్రలు శారద, చిన్ని, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సంగెంలో..

సంగెం : రైతులు తమ పశువులకు వ్యాధులు సోకకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సర్పంచ్ మేరుగు మల్లేశం అన్నారు. బుధవారం మండలంలోని గొల్లపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పశువైద్య సిబ్బంది భాన్య, గోపాల మిత్రలు కమలాకర్, బాబు, జితేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందలో గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం కావడంతో దుస్తులు, వంట సామగ్రి, ఇతర వస్తువులు కాలిబూడిదయ్యాయి. దీంతో అదే గ్రామానికి చెందిన సేవా భారతి కార్యకర్తలు బుధవారం బాధిత మఠం సంపత్ కుటుంబానికి దుప్పట్లు, దుస్తులు, పిల్లలకు నోట్‌బుక్స్‌లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మోడెం కుమారస్వామి, అనుమాస ప్రేమ్ ప్రసాద్, కారింగుల శ్రీనివాస్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పర్వతగిరి : మండలంలో కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణం, విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవానికి విరాళాలు సేకరించారు. ఈ మేరకు బుధవారం రంగు శ్రీనివాస్‌గౌడ్ రూ.10వేలు, అక్కల రవి రూ.5వేలు విరాళంగా అందజేశారు.

బియ్యం అందజేత

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన జెట్టబోయిన పైడి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబానికి బుధవారం మాజీ ఎంపీపీ జక్క అశోక్ 75 కిలోలు, కంది కృష్ణ చైతన్యరెడ్డి 75 కిలోలు, సర్పంచ్ కుండె మల్లయ్య 50 కేజీల బియ్యం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పింగిలి అశోక్‌రెడ్డి, సురేష్, నరేష్, రాజు ఉన్నారు.

ఆర్‌వీఆర్‌కు దయాకర్‌రావు పరామర్శ

సంగెం : మండలంలోని గాంధీనగర్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రావిపాటి వెంకటేశ్వర్ రావును రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం పరామర్శించారు. ఇటీవల వెంకటేశ్వర్‌రావు తల్లి నాగేంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, గాంధీనగర్ సర్పంచ్ రావిపాటి ఏకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన సూత్రపు భాస్కర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. కాగా భాస్కర్‌కు గీసుకొండ గ్రామానికి చెందిన రిటైర్డు బ్యాంక్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ రూ.5,000, ఎంఈఓ సత్యనారాయణ, రూ.1,000, దుగ్గొండి హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్ రూ.2,000, పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, రవికిరణ్ రూ.2,000 అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్ పాల్గొన్నారు.

క్షీరాభిషేకం



దుగ్గొండి : మండలంలోని గోపాలపురం నుంచి గొల్లపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరు చేయడంతో బీఆర్‌ఎస్ శ్రేణులు, గొల్లపల్లి గ్రామస్తులు బుధవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడారు. మండల పరిధిలోని మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

సుకినె రాజేశ్వర్‌రావు, వంగేటి అశోక్‌కుమార్, సర్పంచ్ నీలం పైడయ్య, ముప్పారపు ఎర్రయ్య, రమేష్, శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, నీలం రాజు, తిమ్మాపురం శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

రాయపర్తి : సీపీఎస్ రద్దుతో పాటు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో నిర్వహించ తలపెట్టిన ర్యాలీ, ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అజ్మీరా ఉమాదేవి, వివిధ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



చెన్నారావుపేట : ఉపాధ్యాయుల సమస్యలపై ఈనెల 12 న జిల్లాలో, సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన ధర్నా, రాస్తారోకోలను విజయవంతం చేయాలని యూఎస్‌పీఎస్ బాధ్యులు భద్రయ్య, సరళ, పాపమ్మ, జ్యోతి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ ఆవరణలో బుధవారం మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న ర్యాలీలు, ధర్నాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యాకయ్య, ఇంద్రయ్య, కట్టస్వామి, కొంరయ్య, రవి, ఉమాశంకర్, వెంకటయ్య, శ్రీహరి, కుమారస్వామి, స్వామి ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

వర్ధన్నపేట : వర్ధన్నపేటలో బుధవారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల అధ్యక్షుడు బిర్రు రాజు అధ్యక్షతన నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్ము రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జెండా చేత బూని అంబేడ్కర్ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించారు.

గీసుకొండ : మండలంలోని కొనాయమాకులలో మండల యూత్ కాంగ్రెస్ అవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల రుద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. నాయకులు చాడ కొమురారెడ్డి, గుండెకారి రాజు, సంతోష్, అఖిలాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తుకు బారులు

నర్సంపేట రూరల్ /వర్ధన్నపేట: నర్సంపేట, వర్ధన్నపేట మండలాల్లో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసేందుకు అర్జీదారులు తహసీల్దార్ కార్యాలయానికి పరుగులు తీశారు. ప్రభుత్వం కులం, ఆదాయం సర్టిఫికెట్లు కావాలని చెప్పడంతో ప్రజలంతా ఒక్కసారిగా ఎగబడడంతో సర్వర్ డౌన్ అయింది. నర్సంపేటలో మొదటి రోజు 140, రెండోరోజు 720 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు. అలాగే వర్ధన్నపేటలో 1,909 దరఖాస్తులు వచ్చాయి.

దరఖాస్తు గడువు పెంచాలి

నర్సంపేట/దుగ్గొండి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువును పెంచాలని జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ శివకోటియాదవ్, ఎంసీపీఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ డిమాండ్ చేశారు. గృహలక్ష్మి గడువు ఒక్కరోజే మిగిలి ఉండటంతో తహసీల్దార్, మున్సిపాలిటీలు, మీ సేవా కేంద్రాలు కిటకిట లాడుతున్నాయన్నారు. రూ. 3లక్షలతో ఇంటి నిర్మాణం ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వమే చెప్పాలన్నారు.